క్లుప్తంగా

పైపులైన్‌కు మరమ్మతు

సాక్షి ఎఫెక్ట్..



కురవి: మండల కేంద్రంలోని జాతీయ రహదారి వెంట ఉన్న మంచినీటి పైపులైన్‌కు మరమ్మతులు గురువారం చేశారు. మార్చి 31న సాక్షిలో 'తాగునీటి పైపులైన్ లీకేజీ' వృథాగా పోతున్న నీరు అనే శీర్షికన కథనం ప్రచురితమైన కథనానికి గ్రామ పంచాయతీ కార్యదర్శి దివాకర్ స్పందించారు. పైపులైన్ లీకేజీ మరమ్మతులు చేయించారు. పైపులైన్‌పై సిమెంట్ వేసి లీకేజీ కాకుండా చర్యలు చేపట్టారు.

సౌండ్ బాక్స్ బహూకరణ



నెల్లికుదురు: మండలంలోని నైనాల ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుకున్న 7వ తరగతి విద్యార్థులు.. పై చదువులకు వెళ్తూ.. పాఠశాల హెచ్‌ఎం సంజీవరావుకు గురువారం సౌండ్ బాక్స్‌ను బహూకరించారు. 7వ తరగతి విద్యార్థులకు 6వ తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు.

జైలుశిక్ష

గూడూరు: ఘర్షణ కేసులో నిందితుడైన ఓ వ్యక్తికి జిల్లా కోర్టు జడ్జి తిరుపతి గురువారం రెండేళ్ల జైలు శిక్షతోపాటు రూ.రెండు వేల జరిమానా విధించినట్లు ఎస్సై నగేశ్, కోర్టు కానిస్టేబుల్ రమేష్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని కొల్లాపురం శివారు గంగాదేవి తండాలో 2012 సంవత్సరంలో అదే తండాకు చెందిన భూక్య వాసుతో నూనావత్ కృష్ణ గొడవ పడ్డాడు. వాసు ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై ఎండీ.హన్సన్ కేసు నమోదు చేశారు. ఈ కేసును వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ జయలలిత వాదన మేరకు, ఫైనల్ జడ్జిమెంట్‌గా జేఎఫ్‌సీఎం మహబూబాబాద్ జడ్జి తిరుపతి నిందితుడైన గంగాదేవితండాకు చెందిన నూనావత్ కృష్ణకు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

సన్మానం




బయ్యారం/మహబూబాబాద్ రూరల్ : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో–ఆర్డినేటర్‌గా నియామకమైన బయ్యారం మండలానికి చెందిన జూలకంటి సీతారాంరెడ్డిని గురువారం ఆ పార్టీ నాయకులు, మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఘణపురపు అంజయ్య సన్మానించారు. ఈ సందర్భంగా సీతారాంరెడ్డి మాట్లాడుతూ.. ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపునకు కృషి చేస్తానన్నారు. బొడ్డుపల్లి ఉపేంద్రం, రాందాస్, యాకయ్య పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు



కేసముద్రం: విధుల్లో అంకితభావంతో పనిచేస్తే సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా భద్రినారాయణ అన్నారు. మండలంలోని బోడగుట్టతండా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వేల్పుల ఓదేలు ఉద్యోగ విరమణ సందర్భంగా సన్మాన సభను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమన్నారు. అనంతరం అతన్ని ఘనంగా సన్మానించారు. హెచ్‌ఎం డీవీ రమణ, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు భీరం జనార్దన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మిరియాల సతీష్‌రెడ్డి, రాపాక యాకయ్య, హల్యానాయక్, ప్రవీణ్, గోపాల శ్రీధర్, లక్ష్మీనారాయణ, వీరస్వామి పాల్గొన్నారు.

వంట సామగ్రి పంపిణీ



మహబూబాబాద్ రూరల్ : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్ చిన్ననాటి మిత్రుడు జొన్నలగడ్డ భానుప్రకాష్, రాధిక దంపతుల ఆర్థిక సాయంతో గురువారం 75 నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ వంట సామగ్రి పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలోని ఈద్గాలోగల మదర్సాలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, బొడ్డుపల్లి ఉపేంద్రం, ముస్లిం మత గురువు మహ్మద్ సయీద్ అహ్మద్ రిజ్వీ, ఇనుగుర్తి సుధాకర్, అహ్మద్, నయీం, ఇస్మాయిల్, జావిద్, ఇంతియాజ్ నదీంఖాన్, మందుల రఘు, ఖాజాపాషా, అజ్గర్, రజాక్ పాల్గొన్నారు.



తొర్రూరు రూరల్: ఫత్తేపురంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం సంజీవరావు



డోర్నకల్: కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం



మరిపెడ రూరల్: వీరారంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం రాములు

కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర

తొర్రూరు రూరల్: కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తేనే ధాన్యానికి సరైన మద్దతు ధర లభిస్తుందని ఐకేపీ ఏపీఎం సంజీవరావు అన్నారు. గురువారం మండలంలోని ఫత్తేపురంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టించి పండించిన పంటను ప్రైవేటు దళారులకు అమ్మి రైతులు మోసపోవద్దన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి మట్టి, తాలు లేకుండా కేంద్రాలకు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ భరత్‌చంద్ర, సీసీ పద్మావతి, సీఏలు యమున, సంధ్య, నిర్వాహకులు రజిత, అరుణ, సంధ్య, లక్ష్మీనర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

డోర్నకల్: మండలంలోని తహసీల్దారు బంజర, వెన్నారం గ్రామాల్లో గురువారం ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో ప్రజాప్రతినిధులు హాజరుకాకపోవడంతో ఏపీఎం శంకర్‌నాయక్ కేంద్రాలను ప్రాంరభించారు.

పెద్దవంగర: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని ఏపీఎం రమణాచారి అన్నారు. గురువారం మండలంలోని పోచంపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో మేరమ్మ యాడి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఏఈఓ ప్రవళిక, సీసీలు సుజాత, సుధాకర్, కంప్యూటర్ ఆపరేటర్ అనిల్, కమిటీ సభ్యులు భద్రమ్మ, శోభ, సోమన్న పాల్గొన్నారు.

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

మరిపెడ రూరల్ : దళారులను నమ్మి రైతులు మోసపోకుండా ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని ఏపీఎం రాములు అన్నారు. గురువారం మండలంలోని వీరారంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాగారు. రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు. దళారులు ధాన్యం కొనుగోలు తూకంలో పాత పద్ధతులను అవలంబిస్తు మోసం చేస్తున్నారని, అలాంటి వారిని నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్ముకోవాలని రైతులకు సూచించారు. ధాన్యం మద్దతు ధర ఏ–గ్రేడ్ రకానికి రూ.2,203, సాధారణ రకానికి రూ.2,183 చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘం అధ్యక్షురాలు సోమలక్ష్మి, కార్యదర్శి ఎల్లమ్మ, ఐకేపీ సీసీ రుక్మిణి, ఏపీ రాణి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి జగ్జీవన్ రామ్



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రాజు

మహబూబాబాద్ అర్బన్ : బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.రాజు తెలిపారు. జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా దేశ ఉప ప్రధానిగా సేవలందించారన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్స్ వెంకటేశ్వర్లు, రత్నమాల, అధ్యాపకులు మమత, యుగంధర్, వేణుగోపాల్, బొంద్యాలు, మల్లేశం, రాజేందర్, సుజిత్‌రెడ్డి, రామ్‌రెడ్డి, నరహరి, పీడీ శశికాంత్ పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలో నేడు నిర్వహించనున్న జగ్జీవన్‌రామ్ జయంతిని విజయవంతం చేయాలని అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి తప్పెట్ల వీరన్న పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పూజలు



పూజ చేస్తున్న ఎమ్మెల్యే దంపతులు

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ భూక్య మురళీనాయక్ ఇప్పటివరకు తమ కార్యకలాపాలను సొంత క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ప్రభుత్వం నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (అధికారిక నివాసం)లో కొన్ని మార్పులు, చేర్పులు, వాస్తు దోషాలు ఉండగా అందులోకి ఎమ్మెల్యే మురళీనాయక్ అందులోకి వెళ్లలేదు. వాటన్నింటిని సరిచేయించాక ఎమ్మెల్యే దంపతులు వేద బ్రాహ్మణులచే పూజలు చేయించి గృహ ప్రవేశం చేశారు.

గ్రామీణ వైద్యులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రాచారి

గార్ల: గ్రామీణ ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో అండగా ఉంటూ ప్రథమ చికిత్స చేస్తున్న గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆర్‌ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని మర్రిగూడెం వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో గ్రామీణ వైద్యుల మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామీణ వైద్యులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని సూచించారు. గ్రామాల్లో ఆర్‌ఎంపీలు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఎంతోమంది ప్రాణాలను కాపాడుతున్నారని పేర్కొన్నారు. ఇందుకోసం గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం వృత్తిలో శిక్షణ ఇచ్చి ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. అనంతరం గ్రామీణ వైద్యుల మండల నూతన కమిటీ మండల అధ్యక్షుడిగా సురభి శేష గిరిగౌగ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నజీర్ అహ్మద్, గోళ్ల మాదవరావు, జితేందర్ అగర్వాల్, సీహెచ్ శ్రీను, కొండల్‌రావు, ఎండీ జిలాని, రాజేందర్, జయశంకర్, మదార్, ఉపేందర్, వీరభద్రం, కృష్ణ, శ్రీధర్, అశోక్, శ్రీను, మధుబాబు, అనిల్, బాపనయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరుడి ఆలయ ప్రతిష్ఠాపన



ఆలయంలో భక్తుల కొలాహలం

గూడూరు: మండలంలోని మధనాపురంలో గురువారం లక్ష్మీ గోదా సమేత వేంకటేశ్వరస్వామి నూతన దేవాలయ విమాన గోపుర, శిఖర, ధ్వజ, కలశ యంత్ర, విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు వేద మంత్రోశ్చరణల నడుమ వైభవంగా జరిగాయి. గ్రామానికి చెందిన క్లాస్ వన్ కాంట్రాక్టర్ లింగాల రాధిక సుధీర్‌రెడ్డి దంపతులు రూ.కోటి 50 లక్షలతో ఆలయ నిర్మాణంతోపాటు గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఈ ఆలయ ప్రతిష్ఠాపన పూజలు శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి సహకారంతో పూజారులు ముడుంబై లక్ష్మీనారాయణాచార్యులు, ఉత్పల క్రిష్ణచైతన్యాచార్యులు, గోడవర్తి శ్రావణ్‌కుమార్‌చార్యుల బృందంచే మూడు రోజుల పూజల అనంతరం విగ్రహ ప్రతిష్ఠాపనలు నిర్వహించి, అన్నదానం చేశారు. మధనాపురం గ్రామానికి ఈ నెల 6వ తేదీ శనివారం ఉదయం శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వస్తున్నట్లు ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన పూజారులతో పాటు దాత లింగాల సుధీర్‌రెడ్డి తెలిపారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలోని శ్రీసీతారామచంద్ర స్వామివారి దేవాలయంలో కొలువై ఉన్న శ్రీవెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా బ్రహ్మశ్రీ గుడి రాధాకృష్ణమూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు ఎంవీ.కృష్ణ ప్రసాద్, యాజ్ఞికులు అగ్నిహోత్రం మిధున్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు రాత్రి 7.30 గంటలకు శ్రీఅలివేలుమంగా, పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామివారి కల్యాణోత్సవం నిర్వహిస్తామని తెలిపారు.

బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడి మృతి



రంగారెడ్డి (ఫైల్)

మరిపెడ రూరల్: మరిపెడ మండలం తానంచర్ల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, ప్రముఖ వ్యాపార వేత్త రామసహాయం రంగారెడ్డి (66) గుండెపోటుకు గురై గురువారం మృతి చెందాడు. వ్యాపార నిమిత్తం రంగారెడ్డి కుటుంబంతో కలిసి కొంత కాలంగా హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. ఈ క్రమంలో గురువారం తెల్లవారు జామున మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎంపీ మాలోతు కవిత, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్, గుడిపూడి నవీన్‌రావు హైదరాబాద్‌లో రంగారెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి వెంట ఎంపీపీ గుగులోతు అరుణరాంబాబు, జెడ్పీటీసీ సభ్యులు తేజావత్ శారదరవీందర్ నాయక్, మహేందర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, వెంకన్న, నరేష్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

రంగారెడ్డి మృతి తీరనిలోటు

కురవి: రంగారెడ్డి మృతి క్రీడాకారులకు తీరనిలోటని పీఈటీ, మాజీ ఆలయ చైర్మన్ మేక దామోదర్‌రెడ్డి అన్నారు. కురవి మండలంలో క్రీడలను ఎంతగానో ప్రోత్సహించాడని గుర్తు చేశారు.

వేర్వేరు ప్రమాదాల్లో పలువురికి గాయాలు

గేదెను తప్పించబోయి కారు పల్టీ

మహబూబాబాద్ రూరల్ : జిల్లా వ్యాప్తంగా గురువారం జరిగిన పలు ప్రమాదాల్లో పలువురు గాయపడి ఆస్పత్రిపాలయ్యారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బేతోలు గ్రామ శివారు రజాలిపేట క్రాస్ వద్ద గురువారం ఓ కారు గేదెను తప్పించబోయి పల్టీ కొట్టింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి చెందిన శ్రీను, గుణశేఖర్, రోహిత్, సాయికృష్ణ కారులో ఓ వివాహానికి హాజరై తిరుగు ప్రయాణమయ్యారు. కురవి మీదుగా మహబూబాబాద్ వైపునకు వస్తుండగా బేతోలు గ్రామ శివారు రజాలిపేట క్రాస్ వద్దకు చేరుకుంటుండగా ఎదురుగా గేదె వచ్చింది. దాన్ని తప్పించే క్రమంలో కారు అదుపుతప్పి పక్కనే ఉన్న పొలాల్లో పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్నవారికి గాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం అందించారు. పైలెట్ వీరన్న, ఈఎంటీ బంగారి సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు.

అదుపుతప్పిన ఆటో..

వరంగల్ పట్టణంలోని గరీబ్‌నగర్‌కు చెందిన శివరాత్రి ఐలయ్య, కుంచపు వెంకన్న, ఒర్సు సాంబయ్య, బొంత రాజు, మరో ఇద్దరు గురువారం ఆటోలో మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లిలో జరిగిన ఓ వివాహానికి హాజరై తిరుగు ప్రయాణమయ్యారు. మహబూబాబాద్ మండలంలోని సికింద్రాబాద్ తండా గ్రామ శివారుకు చేరుకుంటుండగా ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు.

గీతకార్మికుడికి గాయాలు

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలో గురువారం కల్లు గీసేందుకు ఓ గీతకార్మికుడు ఎక్కిన తాటిచెట్టు ఒక్కసారిగా విరిగింది. దీంతో చెట్టుపై నున్న గీతకార్మికుడు కిందపడటంతో గాయాలపాలయ్యాడు. గీతకార్మికుడు కూటికంటి సూరయ్య చెట్లముప్పారం వెళ్లే దారిలో తాటిచెట్టు ఎక్కాడు. కల్లు గీస్తుండగా తాటిచెట్టు మొదలు భాగంలో ఒక్కసారిగా విరిగి పక్కనే ఉన్న పంటపొలంలో పడింది. చెట్టుతోపాటు సూరయ్య కింద పడిపోయాడు. దీంతో అతడి నడుముభాగంలో గాయాలు కాగా, 108లో జిల్లా ఆస్పత్రికి తరలించారు.

సమస్య తలెత్తకుండా చర్యలు

పెద్దవంగర: మండలంలో నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కోఆపరేటివ్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వేణుమాధవ్‌తో కలసి గ్రామాధికారులతో సమావేశం నిర్వహించారు. తాగునీటి ఎద్దడి తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండలంలోని ఆయా జీపీ కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలలో ఎంపీఓ సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ ఎండీ కూకుబ్ పాషా, స్పెషల్ అధికారులు, పాల్గొన్నారు.

దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం



తొర్రూరు: చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కమిషనర్

తొర్రూరు: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదపడతాయని మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం, హరిపిరాల రోడ్డులో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కమిషనర్ ప్రారంభించారు. ఎండలు అధికంగా ఉన్న తరుణంలో మంచినీటి కోసం బాటసారులు ఇబ్బందులు పడకుండా దాతలు ఏర్పాట్లు చేయడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో ఏఈ రంజిత్, మేనేజర్ కట్టా స్వామి, హెల్త్ అసిస్టెంట్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

కేసముద్రం: మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తహసీల్దార్ దామోదర్ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో కార్యదర్శి అశోక్, కృష్ణమూర్తి, పేమలత తదితరులు పాల్గొన్నారు.

గార్ల: గార్ల నెహ్రూసెంటర్‌లో గురువారం పంచాయతీ కార్యదర్శి కర్రు కుమారస్వామి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామాల నుంచి నిత్యావసరాలు తీర్చుకునేందుకు మండల కేంద్రానికి వచ్చే ప్రజల దాహర్తి తీర్చేందుకు గార్లలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ బిల్ కలెక్టర్ కిషోర్, కలీం, దాసు, రమేష్, సుధాకర్ పాల్గొన్నారు.

వార్డెన్లను సస్పెండ్ చేయాలి

మహబూబాబాద్ అర్బన్ : విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బీసీ హాస్టల్ వార్డెన్లను సస్పెండ్ చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు అధికారులను కోరారు. ఈ మేరకు మానుకోట బీసీ సంక్షేమ శాఖ అధికారి నర్సింహస్వామికి ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ కమిటీ సభ్యులు గంధసిరి జ్యోతిబసు, గుండ్ల రాకేష్, వినయ్, వరుణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సడలమ్మ జాతర



సడలమ్మ కంకవనం తీసుకొస్తున్న పూజారులు

కొత్తగూడ : మండలంలోని కొత్తపల్లి గ్రామంలో వెలసిన సడలమ్మ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఘనంగా మొక్కులు చెల్లించారు. మల్లెల వంశీయుల ఇలవేల్పుగా సడలమ్మను భక్తిశ్రద్ధలతో కొలుస్తారు. రెండేళ్లకోసారి సడలమ్మ జాతరను స్థానికులు నిర్వహిస్తారు. జాతరకు కొత్తగూడ, గంగారం మండలాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. పులిగండిగుట్ట నుంచి వనం శివసత్తులు, ఆదివాసీ పూజారులు కంకవనం తీసుకుని వచ్చి ప్రతిష్ఠిస్తారు. శుక్రవారం రాత్రి అమ్మవారు వన ప్రవేశం చేయడంతో జాతర ముగుస్తుంది.

మండల సభ వాయిదా

కురవి: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. గురువారం ఎంపీపీ గుగులోత్ పద్మావతి అధ్యక్షతన మండల సభ నిర్వహించగా.. ఎంపీటీసీ సభ్యుల కోరం లేకపోవడంతో సభను వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీఓ వీరబాబు ప్రకటించారు. తదుపరి మండల సభ తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వీరబాబు, తహసీల్దార్ సునీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



మరిపెడ రూరల్ : మండలంలోని రాంపురం గ్రామంలో గల కంఠమహేశ్వర స్వామి ఆలయంలో ప్రారంభోత్సవానికి డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గౌడ కులస్తులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రఘువీర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వీరాంజి, సత్యశ్రీనివాస్, ఉపేందర్, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

మహబూబాబాద్ రూరల్ : పార్లమెంట్ ఎన్నికల ప్రత్యేక తనిఖీల్లో భాగంగా ఎక్సైజ్ అధికారులు మహబూబాబాద్ మండలంలోని గడ్డిగూడెం తండా గ్రామ పరిధిలో గురువారం గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. గుడుంబా తయారీదారులు బెల్లం పానకాన్ని నిలువ చేసిన ప్రాంతాలను కనుగొని వాటిని వెలికితీసి ధ్వంసం చేశారు. గుడుంబా తయారీ, క్రయవిక్రయాలు చేస్తే కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ సీఐ చిరంజీవి హెచ్చరించారు.

బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

కురవి: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం అన్నారు. గురువారం మండలంలోని నారాయణపురం గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు ధారావత్ తాన్‌సింగ్‌నాయక్, బానోత్ దీప్లా, ధరావత్ మల్సూర్, బానోత్ రవీందర్, భూక్య అర్జున్, బానోత్ కృష్ణ, తేజావత్ కృష్ణ, హుస్సేన్‌ల ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వీరభద్రం మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బండి శ్రీనివాస్, లింగ్యా నాయక్, బానోత్ రమేష్‌నాయక్, బాలు, ముత్యం సారయ్య, భూక్య రమేష్,భూక్య భద్రు, వీరన్న, మోతీలాల్, మాలు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుతాం

తొర్రూరు: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటడం ఖాయమని బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ ఎనగందుల శ్రవణ్ అన్నారు. బీజేవైఎం ఆధ్వర్యంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ జన్మదిన వేడుకలు గురువారం డివిజన్ కేంద్రంలో నిర్వహించారు.సిరికొండ సంపత్, రాజేష్, నూకల నవీన్, పెండ్యాల గణేష్, మంచాల సుమన్, సంతోష్, శివ పాల్గొన్నారు.

గడ్డివాముల దగ్ధం



చిన్నగూడూరు: పశుగ్రాసం కోసం కూడబెట్టిన గడ్డివాములు దగ్ధమైన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రానికి చెందిన కాగు సంపత్, బొల్లు యాకన్న పశువుల మేత కోసం ఇంటి ఆవరణలో గడ్డి వాము చేసుకున్నారు. గురువారం ప్రమాదవశాత్తు మంటలు అంటుకోవడంతో గమనించిన స్థానికులు నీళ్లతో ఆర్పే ప్రయత్నం చేశారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు చేరుకుని మంటలను ఆర్పేశారు. సంపత్‌కు చెందిన 150 గడ్డి మోపులు, యాకన్నకు చెందిన 70 గడ్డి మోపులు కాలిపోయి సుమారు రూ.42వేలు నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు. సంఘటనా స్థలాన్ని ఎస్సై ఝాన్సీ పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి

మరిపెడ: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బలరాం నాయక్‌ను గెలిపించాలని టీపీసీసీ ఓబీసీ రాష్ట్ర జాయింట్ కో ఆర్డినేటర్ రాందాసు కోరారు. మరిపెడలో ఆయన గురువారం మాట్లాడారు. గంగులు, సాయి, శాంతయ్య, ఉప్పలయ్య, రవి, చిన్నోడు, వెంకన్న పాల్గొన్నారు.

నియామకం



బయ్యారం : బీజేపీ మండల అధ్యక్షుడిగా రాసాల నరేష్‌యాదవ్‌ను నియమిస్తూ గురువారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేష్‌యాదవ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలి

మరిపెడ రూరల్ : వేసవి దృష్ట్యా తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా వెటర్నరీ అధికారి సుధాకర్ అధికారులకు సూచించారు. మండలంలోని బావోజీగూడెం, వెంకంపాడు, చిల్లంచర్ల గ్రామాల్లో ఎంపీడీఓ రేవతితో కలిసి ఆయన గురువారం పర్యటించారు. ఆయా గ్రామాల్లో వేసవికాలంలో ప్రజలకు సరఫరా చేసే తాగునీటి యాక్షన్ ప్లాన్‌ను వారు పరిశీలించారు. గిరిపురం గ్రామ కార్యదర్శి ద్వారా మంచినీటిపై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. చిల్లంచర్ల గ్రామంలో నీటిని వృథా చేస్తున్న గాడుదుల రాంమూర్తి, కొలిచెలమ సతీష్‌లను మందలించి మరోసారి పునరావృతం చేస్తే నీటి కనెక్షన్ తొలగిస్తామని వారిని హెచ్చరించారు.

పనిచేయని ఏటీఎం

నెల్లికుదురు: మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకు ఆవరణలో ఉన్న ఏటీఎం సెంటర్ నెలల తరబడి నిరుపయోగంగా ఉంటుంది. దీంతో ఖాతాదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డబ్బులు డ్రా చేసుకోవాలంటే బ్యాంక్‌కు వెళ్లి లైన్‌లో నిలబడితే సమయం వృథా అవుతుందని వాపోతున్నారు. సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలి



అన్యూవల్ డేలో పాల్గొన్న సీడీపీఓ

గూడూరు: ప్రతీ ఒక్కరు పోషకాహారంతో పాటు చిన్న పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించే అంగన్‌వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలని సీడీపీఓ నీలోఫర్ అజ్మీ అన్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం 5 సంవత్సరాలు నిండిన పూర్వప్రాథమిక విద్యను పూర్తి చేసుకున్న పిల్లలకు అన్యూవల్ డే నిర్వహించారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, సూపర్‌వైజర్ కళావతి, టీచర్ మంగమ్మ పాల్గొన్నారు.